విశాలాంధ్ర గోదావరి జిల్లా
ఏలూరు, పశ్చిమగోదావరి

కోడిపందాలు నిర్వహిస్తే కఠిన చర్యలు

విశాలాంధ్ర - తణుకు : సంక్రాంతి సందర్భంగా గ్రామాల్లో కోడి పందాలు నిర్వహించకుండా ఎప్పటికప్పుడు సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని తహసీల్దార్ పీఎన్‌డీ ప్రసాద్ అన్నారు. కోడి పందాల నివారణలో భాగంగా తహసీల్దార్ కార్యాలయంలో గ్రామ కార్యదర్శులు, వీఆర్వోలు, పోలీసులకు నిర్వహించిన సమీక్షా సమావేశం కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. కోడి పందాలు, అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా గ్రామాల్లోని కార్యదర్శులు, రెవెన్యూ సిబ్బంది, మహిళా పోలీసులు నిఘా నిర్వహించాలని సూచించారు. ఎప్పటికప్పుడు సిబ్బంది అప్రమత్తంగా ఉండాలన్నారు. కోడి పందాలతో పాటు గుండాట, పేకాట, అక్రమ మద్యం, అమ్మకాలు వంటి వాటిని కూడా అరికట్టేందుకు సిబ్బంది పర్యవేక్షించాలని కోరారు. గ్రామాల్లో బరులు ఏర్పాటు చేసే భూ యజమానుల వివరాలు, బరుల నిర్వాహకుల వివరాలను ఎప్పటికప్పుడు అందజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మునిసిపల్ కమిషనర్ ఎస్. నాగేశ్వరరావు, ఏఎస్ ఐ గోవిందరావు, గ్రామ కార్యదర్శులు గుత్తికొండ వెంకటేశ్వర్లు, యుగంధర్ శ్రీనివాస్, వీఆర్వోలు, మహిళా పోలీసులు తదితరులు పాల్గొన్నారు.

వైసీపీ పాలనలోనే అభివృద్ధి, సంక్షేమం

విశాలాంధ్ర-మండవల్లి : గడప గడపకు సంక్షేమ పథకాలు అందిస్తున్నది వైసీపీ ప్రభుత్వమేనని శాసనసభ్యులు దూలం నాగేశ్వరరావు అన్నారు. లోకుమూడి గ్రామంలో మంగళవారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే డీఎన్నార్ ప్రతి ఇంటికి వెళ్లి పథకాల అమలు తీరుని వివరించారు.సామాన్యులకు పథకాలు అందుతున్నాయని, వలంటీర్ల వ్యవస్థ, గ్రామసచివాలయాలు ప్రజలకు నిరంతరం అండగా ఉంటున్నాయన్నారు. కార్యక్రమంలో ఎంపిపి పెద్దిరెడ్డి శ్రీరామ దుర్గా ప్రసాద్, ఇంచార్జి ఈవోపిఆర్డి రాధిక, సర్పంచులు కరేటి నాగమణి, తలారి దనలక్ష్మీ,బేతపూడి ఏసోబురాజు, కార్యదర్శి కొండలు ,నాయకులు తలారి వెంకటస్వామి, బి.గోకర్ణ, జంగం వరలక్ష్మీ తదితరులు,పలుశాఖల సిబ్బంది పాల్గొన్నారు.

కొర్లపాడు అభివృద్ధి వేగవంతం

విశాలాంధ్ర-మండవల్లి: అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతం చేయటంతో పాటు సంక్షేమ పథకాలు అందరికి అందేలాగా కృషి చేస్తానని కొర్లపాడు గ్రామసర్పంచ్ యడాలి నాగేశ్వరరావు అన్నారు. మంగళవారం కొర్లపాడు గ్రామంలో సర్పంచ్ నాగేశ్వరరావు అధ్యక్షతన గ్రామసభ జరిగింది. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ పంచాయతీ నిధుల సౌలభ్యతను బట్టి అభివృద్ధి కార్యకలాపాలు వేగవంతం చేస్తానన్నారు. సంక్షేమ పథకాలు అమలుపై సమీక్షించి ఓటర్లనుండి సూచనలు తీసుకున్నారు. కార్యదర్శి దయామణి, సచివాలయ కన్వీనర్ చందు శ్రీనివాసరావు, పంచాయతీ సభ్యులు, పలు శాఖల సిబ్బంది, సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

జోగయ్యను పరామర్శించిన ఎమ్మెల్యే నిమ్మల

విశాలాంధ్ర - పాలకొల్లు : నిరాహార దీక్ష విరమించిన మాజీ ఎంపీ, కాపు సంక్షేమ సేన అధ్యక్షులు చేగొండి వెంకట హరి రామ జోగయ్య ను, పాలకొల్లు ఎమ్మెల్యే నిమ్మల రామానాయుడు మంగళవారం, జోగయ్య గృహానికి వెళ్లి స్వయంగా పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితిని, భవిష్యత్తు కార్యాచరణను అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట టిడిపి నాయకులు గండేటి వెంకటేశ్వరరావు, పెచ్చెట్టి బాబు తదితరులు ఉన్నారు.

ఉంగుటూరుకు ఇద్దరు వైసీపీ అధ్యక్షులా? అయోమయంలో కార్యకర్తలు

విశాలాంధ్ర-ఉంగుటూరు : ఉంగుటూరు గ్రామానికి కోరాడ శివ, రంగు వెంకటేశ్వర రావులు వైసీపీ అధ్యక్షులుగా కొనసాగుతున్నారు. నేనే ఉంగు టూరు కి గ్రామ అధ్యక్షుడు అని నన్ను ఎవరు తీయలేదని ఎమ్మెల్యే ఆశీస్సులు ఉన్నాయని శివ అంటున్నాడు. నన్ను కొత్తగా పార్టీ ఎన్నుకున్న దని అధికారికంగా గ్రామ అధ్యక్షుడిని నేనేనని వెంకటేశ్వరరావు అంటున్నారు. గ్రామంలో ఇద్దరు అధ్యక్షులు ఉండటంతో అసలు ఎవరు అధ్యక్షుడు అనేది పార్టీ ప్రతినిధులు చెప్పలేకపోతున్నారు. దీంతో గ్రామంలో వైసీపీ కార్యకర్తలు అయోమయంలో పడ్డారు. గ్రామ వైసీపీ కార్యకర్తల సమావేశం పెట్టకుండా పాత అధ్యక్షుడు శివను ఎలా తొలగించారు. కొత్త వారిని ఎవరు ఎన్నుకున్నారని కార్యకర్తలు ప్రశ్నిస్తున్నారు. సమావేశం ఏర్పాటు చేసి గ్రామ వైసిపి అధ్యక్షుడు ఎవరనేది ప్రకటిస్తే మంచిదని సీనియర్ నాయకులు అంటున్నారు.

రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తున్న ముఖ్యమంత్రి జగన్

విశాలాంధ్ర - కొయ్యలగూడెం : ముఖ్యమంత్రి జగన్ రాష్ట్రాన్ని అన్ని విధాల అభివృద్ధి చేస్తున్నారని పోలవరం శాసనసభ్యులు తెల్లం బాలరాజు అన్నారు. స్థానిక ఎంపీడీవో కార్యాలయం వద్ద మంగళవారం నూతన పెన్షన్ల పంపిణీ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎన్నికల సమయంలో వచ్చే వాళ్ళు పగటి వేషగాళ్లని, మాట ఇస్తే నెరవేర్చే ముఖ్యమంత్రి జగన్ అన్నారు. గత ప్రభుత్వాల కంటే వైయస్సార్ ప్రభుత్వం వికలాంగులకు, వితంతువులకు, వృద్ధులకు, పింఛన్లు పెంచిన ఘనత ముఖ్యమంత్రి జగన్ దేనన్నారు.ఇచ్చిన హామీలను నెరవేర్చే ఏకైక ముఖ్యమంత్రి జగన్ అని కొనియాడారు. అనంతరం మండలంలో ఉన్న అన్ని గ్రామ పంచాయతీల పరిధిలో నూతనంగా 401 మందికి మంజూరైన పెన్షన్లను తెల్లం బాలరాజు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గంజిమల రామారావు, జెడ్పీటీసీ దాసరి శ్రీలక్ష్మి, వైస్ ఎంపీపీ తుమ్మలపల్లి గంగరాజు, మంతెన సోమరాజు, మండల సర్పంచ్ ఛాంబర్ అధ్యక్షుడు ఏలేటి చిన్న తుక్కయ్య, ఎంపీడీవో కృష్ణ ప్రసాద్, ఎంపీటీసీలు, సర్పంచులు, వార్డు మెంబర్లు ,వైఎస్ఆర్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

10 వేల గోనె సంచుల సరఫరా

విశాలాంధ్ర - లింగపాలెం : లింగపాలెం మండలానికి మంగళవారం 10 వేల గోనె సంచులు సరఫరా చేశారు. కొన్ని రోజులుగా సంచుల కోసం ఎదురుచూస్తున్న రైతులకు అధికారులు వీటిని కొంతమేర ఏర్పాటు చేశారు. మండలానికి 70 వేల గోనె సంచులు కావాల్సి ఉందని మండల స్థాయి అధికారులు అంటున్నారు. 10 వేల సంచులు రావటంతో వీటిని ధర్మాజీగూడెం, అయ్యపరాజుగూడెం, కలరాయనగూడెం రైతులకు అందించారు.

గోపాలకృష్ణమూర్తి ఆశయాలను కొనసాగించాలి

సీపీఐ ఏలూరు జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య

విశాలాంధ్ర- ఏలూరు : పోలా గోపాలకృష్ణమూర్తి ఆశయాలను స్ఫూర్తిగా తీసుకొని సీపీఐ శ్రేణులు క్రియాశీలకంగా పని చేయాలని సీపీఐ ఏలూరు జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య పిలుపునిచ్చారు. ఏలూరు పట్టణ కార్యదర్శిగా పనిచేసిన పోలా గోపాలకృష్ణమూర్తి 23వ వర్ధంతి స్థానిక సీపీఐ జిల్లా కార్యాలయం స్ఫూర్తి భవనంలో సీపీఐ ఏలూరు ఏరియా ఆధ్వర్యంలో ఏరియా కార్యదర్శి ఉప్పులూరి హేమ శంకర్ అధ్యక్షతన జరిగింది.పోలా గోపాలకృష్ణమూర్తి చిత్రపటానికి సీపీఐ జిల్లా కార్యదర్శి కృష్ణ చైతన్య పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా కృష్ణ చైతన్య మాట్లాడుతూ గోపాలకృష్ణమూర్తి నిత్యం ప్రజలలో ఉంటూ ప్రజా సమస్యలపై పోరాటాలు నిర్వహించి సమస్యల పరిష్కారానికి కృషి చేశారన్నారు. చివరి శ్వాస వరకు కమ్యూనిస్టుగానే ఉన్నారని కొనియాడారు. ఆదర్శవంతంగా ఆయన జీవించారన్నారు. ఆయన ఆశయాలను అనుసరించి కమ్యూనిస్టు ఉద్యమాన్ని మరింత ముందుకు తీసుకువెళ్లాలని కోరారు. వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బండి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ గోపాలకృష్ణమూర్తి పట్టణంలో లాగుడు బండ్లు, జట్టు, చుట్టల కార్మిక సంఘాల నిర్మాణంలో విశేషమైన కృషి చేశారని కొనియాడారు. తన శేష జీవితం సీపీఐకి అంకితం చేశారని, తన కుమారులు, కుమార్తెలకు ఆదర్శ వివాహాలు చేసి స్ఫూర్తిగా నిలిచారన్నారు. పట్టణంలో సీపీఐ బలోపేతానికి కృషి చేశారన్నారు. వ్యవసాయ కార్మిక సంఘం తరఫున ఘనంగా నివాళులర్పిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన ఉప్పులూరి హేమ శంకర్ మాట్లాడుతూ గోపాల కృష్ణమూర్తి అంకిత భావం, నిబద్ధతతో అందరికీ ఆదర్శప్రాయంగా ఉండే విధంగా పనిచేశారన్నారు. విధానాల పట్ల, కమ్యూనిస్టు పార్టీ ప్రణాళికను అనుసరించి సీపీఐ శ్రేణులకు మార్గదర్శకంగా పనిచేశారని చేశారని గుర్తు చేశారు. ఆదర్శప్రాయమైన ఆయన ఆశయాలను కొనసాగించడమే మనము ఆయనకు ఇచ్చే ఘనమైన నివాళి అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పుప్పాల కన్నబాబు, కొండేటి బేబి, రెడ్డి శ్రీనివాస్ డాంగే, ఎంఎహకీం, కనకం జగన్, సాయన బాలు, పాల బలరాం,అడ్డగర్ల లక్ష్మి ఇందిర, విశ్రాంత జడ్జి పి. లక్ష్మి,ఉప్పులూరి లక్ష్మి, భవాని,మావూరి విజయ, కొల్లూరి సుధారాణి,జి. స్వాతి, తదితరులు పాల్గొని గోపాలకృష్ణమూర్తికి ఘన నివాళులర్పించారు.

జివో నెం.30 ఉపసంహరించాలి

విశాలాంధ్ర - ఏలూరు : సభలు, సమావేశాలు, ర్యాలీలపై ఆంక్షలు విధిస్తూ విడుదల చేసిన జి.వో.నెం.30ని రద్దు చేయాలని సీపీఐ ఏలూరు జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య ప్రభుత్వాన్ని మంగళవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ప్రజా స్వామ్యంలో ప్రశ్నించే హక్కు రాజ్యాంగం కల్పించిందని ప్రజా సమస్యలపై ప్రతిపక్షాలు నిత్యం పోరాటాలు చేస్తాయని వీటిని అడ్డుకోవాలని చూడడం అరచేతితో సూర్యుడిని ఆపడమేనన్నారు. ప్రభుత్వం జారీ చేసిన జి.ఓ.నెం.30 ప్రజాస్వామ్యానికి గొడ్డలి పెట్టు అని విమర్శించారు. ప్రజలు మెచ్చేలా ప్రజారంజక పాలన చేస్తూ, రాష్ట్రాన్ని అభివృద్ధి చేయాలని హితవు పలికారు. రాజకీయ పార్టీల సభలు, సమావేశాలపై ఆంక్షలు విధించడం రాజ్యాంగ హక్కులను కాలరాయడమేనని విమర్శించారు. ప్రజా సమస్యలపై ప్రతిపక్షాలు స్పందించినప్పుడు ప్రజలు మద్దతు ఇవ్వడం సహజమేనని దానిని ఆపాలని చూడడం పాలనలో సరైన విధానం కాదన్నారు. ప్రతిపక్షాలను గొంతు నొక్కే చర్యలు విడనాడి జీ.వో.నెం.30ని తక్షణమే ఉపసంహరించాలని డిమాండ్ చేశారు. ఉపసంహరించని పక్షంలో ప్రజా ఆగ్రహానికి గురి కావాల్సి వస్తుందని హెచ్చరించారు.

డప్పు కళాకారులకు గుర్తింపు కార్డులు ఇవ్వాలి

విశాలాంధ్ర - పెనుమంట్ర : రాష్ట్రంలో ఉన్న దళిత డప్పు కళాకారులకు సాంస్కృతిక శాఖ ద్వారా ప్రభుత్వం గుర్తింపు కార్డులు ఇవ్వాలని దళిత డప్పు కళాకారుల సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కళింగ లక్ష్మణరావు డిమాండ్ చేశారు. దళిత డప్పు కళాకారుల సంఘం పశ్చిమగోదావరి జిల్లా సమావేశం మార్టేరు హై స్కూల్ గ్రౌండ్‌లో సంఘం ఉపాధ్యక్షుడు దిద్దే ఫ్లైడర్ అధ్యక్షతన సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న లక్ష్మణరావు మాట్లాడుతూ జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చి 4 సంవత్సరాలు కావస్తున్నా డప్పు కళాకారులకు గుర్తింపు కార్డులు ఇవ్వడంలో నిర్లక్ష్యంగా వ్యవహరించిందన్నారు. గత ప్రభుత్వం దాదాపు రాష్ట్రవ్యాప్తంగా 60 వేలకు పైగా డప్పు కళాకారుల పెన్షన్ ఇచ్చారని, ఈ ప్రభుత్వం గుర్తింపు కార్డులు,పెన్షన్ ఇవ్వడంలో అలసత్వం వహిస్తున్నదన్నారు. కొత్తవారికి వివిధ రూపాలలో కొర్రీలు పెట్టడం తప్ప ఈ ప్రభుత్వం చేసింది శూన్యం అన్నారు. ప్రభుత్వం దళితుల పట్ల, దళిత డప్పు కళాకారుల పట్ల వివక్ష చూపుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. డప్పు కళాకారుల పట్ల ఇదేవిధంగా మొండి వైఖరి అవలంబిస్తే రానున్న రోజుల్లో దళిత సామాజిక వర్గం తగిన గుణపాఠం చెబుతుందని హెచ్చరించారు. ఈ సమావేశంలో జిల్లా అధ్యక్షులు లాల్సన్, కార్యదర్శి దిద్దే నాగేశ్వరరావు, పెనుమాక అబూ సలీం. సెట్టిమీ నాగేశ్వరరావు, సిర్ర పెద్దిరాజు, పల్లెటి రాముడు, కంకిపాడు కృష్ణారావు, ముప్పిడి నాగేశ్వరరావు, సొంగ రామారావు, బత్తిన వీర్రాజు, తదితర జిల్లా కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

గ్రామ కమిటీలే జనసేన పార్టీకి పునాదులు

విశాలాంధ్ర - ఉండి : గ్రామ పార్టీ కమిటీలే జనసేన పార్టీకి పునాదులని ఉండి నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జ్ జుత్తుగ నాగరాజు అన్నారు .క్షేత్ర స్థాయిలో జనసేన పార్టీని బలోపేతం చేయాలనే ఉద్దేశ్యంతో గ్రామ పార్టీ కమిటీలను నియమించడం జరుగుతుందని జనసేన పార్టీ ఉండి నియోజకవర్గ ఇన్‌చార్జి జుత్తిగ నాగరాజు అన్నారు. మండలంలోని వాండ్రంలో మండల పార్టీ అధ్యక్షుడు ఎడవల్లి వెంకటేశ్వరరావు, ఉపాధ్యక్షులు గొట్టుముక్కల సుబ్బరాజు అధ్యక్షతన నిర్వహించిన ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జుత్తుగ నాగరాజు,రాష్ట్ర ప్రోగ్రామింగ్ కమిటీ కార్యదర్శి తోట వాసు, చనమల్ల చంద్రశేఖర్,జిల్లా ప్రధాన కార్యదర్శి గవర లక్ష్మీ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గ్రామాలలో పార్టీ బలోపేతం అయితేనే నియోజకవర్గం లో పార్టీ అధికారంలోకి వస్తుందని తెలిపారు. యువతను వైసీపీ మోసగించిందని విమర్శించారు. అనంతరం పార్టీ గ్రామ కమిటీ నూతన అధ్యక్షునిగా రెడ్డిపల్లి శ్రీహరి కృష్ణ ను నియమించారు. ఉపాధ్యక్షులుగా బొంగురోతు నారాయణ, కర్రి రాజేష్, ప్రధానకార్యదర్శులుగా ముప్పిడి కిషోర్, విజ్జిరోతి దినేష్, పాలపర్తి ప్రసాద్, పచ్చా సురేష్, కార్యదర్శులుగా కొరకూటి తేజ, సందాక సాయికిరణ్, కిల్లి దుర్గాప్రసాద్, గల్లా రవీందర్, గోపిశెట్టి వర ప్రసాద్, పర్వతాల గౌరీ శంకర్, సంయుక్త కార్యదర్శులుగా సందాక అశోక్, పాలపర్తి సతీష్, నరేందర్, బొంగురోతు ప్రసాద్, అలుగోలు ప్రసాద్, సుంకర సతీష్, కె. వీరాంజనేయులు, దుర్గా ముకేష్, శ్రీకాంత్, కత్తుల లను నాగరాజు నియమించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ ఉపాధ్యక్షులు గేదెల నరసింహులు, కార్యదర్శి బ్రహ్మానందం, నాయకులు యర్రా రవి, అడపా గణేష్, పెద్దపాటి ప్రసాద్, కురిటి అప్పారావు తదితర నాయకులు, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

ప్రజా సంఘాలను పటిష్ట పరచాలి

విశాలాంధ్ర- కుక్కునూరు : భారత కమ్యూనిస్టుపార్టీతో పాటు, ప్రజాసంఘాలను పటిష్ట పరిచేందుకు కార్యకర్తలు, నాయకులు కృషి చేయాలని సీపీఐ కుక్కునూరు మండల కార్యదర్శి మైసాక్షి వెంకటాచారి పిలుపునిచ్చారు. సీపీఐ కుక్కునూరు మండల కార్యవర్గ సమావేశం మంగళవారం మాజీ జడ్పీటీసీ వరకా శ్యామల అధ్యక్షతన జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 9న ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య మహాసభ ,14 వ తేదీన ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు, 19 న ఆంధ్రప్రదేశ్ గిరిజన సమాఖ్య మహాసభ ,23 న వ్యవసాయ కార్మిక సంఘం మహాసభ,29న ఏఐటీయూసీ మహాసభలు జయప్రదం చేసేందుకు ఆయా సంఘాల నాయకులు కృషి చేయాలని సూచించారు. 2023 సభ్యత్వాలు ఈ నెల 14వ తేదీ లోపు పూర్తి చేయాలని సమావేశం నిర్ణయించింది.నిర్వాసితుల పట్ల ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరిని తప్పుపడుతూ, నిర్వాసితులకు న్యాయం జరిగేంతవరకు సిపిఐ ఆధ్వర్యంలో పోరాటాలకు సిద్ధం కావాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సమితి సభ్యులు కొన్నె లక్ష్మయ్య,వరకా శ్యామల, వరసా పాపారావు ,మడిపల్లి రమణయ్య, బాబురావు తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలలో పనిచేసే ఆయాల బకాయి వేతనాలు విడుదల చేయాలి

విశాలాంధ్ర - నూజివీడు టౌన్ : ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేసే ఆయాల (స్వీపర్స్)కు బకాయి పడ్డ ఉన్న వేతనాలు వెంటనే విడుదల చేయాలని ఏఐటీయూసీ డిమాండ్ చేసింది. ప్రభుత్వ పాఠశాలల్లో పనిచేసే ఆయాల సమస్యలను పరిష్కరించాలని, బకాయి ఉన్న జీతాలు వెంటనే విడుదల చేయాలని మంగళవారం నూజివీడు సబ్ కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. సబ్ కలెక్టర్ ఆదర్శ రాజేంద్రన్‌కు సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు. అనంతరం ఏఐటీయూసీ రాష్ట్ర సమితి సభ్యులు చాట్ల పుల్లారావు మాట్లాడుతూ ఆయాలకు బకాయి ఉన్న జీతాలు వెంటనే విడుదల చేయాలని ,జీవో నెంబర్ 108 ప్రకారం జీతాలు పెంచాలని డిమాండ్ చేశారు. సమాన పనికి సమాన వేతనం కింద రూ. 18వేలు జీతం ఇవ్వాలని, సుప్రీంకోర్టు ఉత్తర్వుల ప్రకారం జీతాలు పెంచవలసి ఉన్నా నేటి వరకు పెంచలేదని ఆవేదన వ్యక్తం చేశారు. పిఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం కల్పించాలన్నారు. ప్రభుత్వం ఉద్యోగ భద్రత ఉద్యోగ భద్రత కల్పించాలని, ప్రభుత్వ పాఠశాలలో పనిచేసే ఆయాలకు అక్కడ ఉన్న పిల్లల సంఖ్యను బట్టి కొత్తగా రిక్రూట్మెంట్ చేయాలన్నారు. తమ న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం పరిష్కరించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ప్రభుత్వ పాఠశాలల ఆయాల సంఘం నాయకులు ఎం. కుమారి, నిర్మల, దుర్గ, దేవ మాత, కరీమున్నిసా, మరియమ్మ, లక్ష్మి, వెంకటేశ్వరమ్మ, రాణి , శాంతి, తదితరులు పాల్గొన్నారు.

మహోన్నత మహిళ సావిత్రిబాయి పూలే

విశాలాంధ్ర - ఏలూరు : సావిత్రిబాయి పూలే మహోన్నత మహిళ అని ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య ఏలూరు నగర కార్యదర్శి అడ్డగర్ల లక్ష్మీ ఇందిర అన్నా రు.ఆంధ్ర ప్రదేశ్ మహిళా సమాఖ్య ఏలూరు నగర సమితి ఆధ్వర్యంలో సావిత్రి బాయి పూలే 192వ జయంతి కార్యక్రమం నగర కార్యదర్శి అడ్డగర్ల లక్ష్మీ ఇందిర అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా లక్ష్మీ ఇందిర మాట్లాడుతూ దేశంలో మొదటి మహిళా ఉపాధ్యాయురాలు, మహిళలకు మొదటి పాఠశాల స్థాపించిన, సంఘ సంస్కర్త సావిత్రీబాయి పూలే అని కొనియాడారు. అట్టడుగు వర్గాల మహిళలకు చదువు ద్వారానే,సమస్త హక్కులు సాధించుకోవచ్చని నమ్మి ఆ ఆశయ సాధనకు జీవితాంతం పోరాడిన మహోన్నత మహిళ సావిత్రి బాయి పూలే అన్నారు. ఏలూరు జిల్లా మహిళా సమాఖ్య కన్వీనర్ కొండేటి బేబి మాట్లాడుతూ విద్య ద్వారానే స్త్రీ విముక్తి సాధ్యపడుతుందని నమ్మి భర్తతో కలసి పూణేలో మొట్టమొదటగా బాలికల పాఠశాలను ఆమె ప్రారంభించారన్నారు. మహిళా సమాఖ్య ఏలూరు శాఖ కోశాధికారి మావూరి విజయ మాట్లాడుతూ సావిత్రి బాయి "జ్యోతీరావు పూలె" ప్రోత్సాహంతోనే ఇంట్లోనే అక్షరాభ్యాసం చేసి విద్యావంతురాలయ్యారని, సమాజంలో ఎన్ని అవమానాలు ఎదురైనా మడమ తిప్పని ధీశాలి అన్నారు. విశ్రాంత జడ్జి అడబాల లక్ష్మీ మాట్లాడుతూ 1848 లోనే దేశంలో విద్యా ఉద్యమం ప్రారంభించిన మొదటి మహిళా ఉపాధ్యాయురాలు అని, చిన్న వయసులోనే మహిళల అభ్యున్నతికి ఆలోచన చేసిన సావిత్రి బాయి పూలే తన జీవితకాలంలో మొత్తం 52 పాఠశాలలు ప్రారంభించారని కొనియాడారు.ఈ కార్యక్రమంలో ఏలూరు నగర మహిళా సమాఖ్య సభ్యులు కొల్లూరి సుధారాణి, ఉప్పులూరి లక్ష్మీ,,భవాని, గొర్లి స్వాతి తదితరులు పాల్గొన్నారు.

సావిత్రిబాయి పూలే గొప్ప సంఘసంస్కర్త

విశాలాంధ్ర - భీమవరం : సమాజంలో అన్ని కట్టుబాట్లను, అవరోధాలను అధిగమించి 1848 లోనే పూణేలో తొలి బాలికల పాఠశాలను ప్రారంభించి విద్యా ఉద్యమం ప్రారంభించిన ధీశాలి, దేశంలోనే తొలి మహిళా ఉపాధ్యాయురాలు సావిత్రి బాయి పూలే అని మహిళా సమాఖ్య పశ్చిమ గోదావరి జిల్లా ప్రధాన కార్యదర్శి సికిలే పుష్పకుమారి అన్నారు.భారతీయ సంఘ సంస్కర్త, తొలి మహిళా ఉపాధ్యాయిని సావిత్రి భాయి పూలే 192 వ జయంతి మంగళవారం మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో భీమ వరం హౌసింగ్ బోర్డు కాలనీలో ఘనంగా నిర్వహించారు.తొలుత పుష్పకుమారి సావిత్రి భాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించి మాట్లాడుతూ విద్యావంతులు కావడం ద్వారానే స్త్రీ విముక్తి సాధ్యమని నమ్మి తన భర్త జ్యోతిరావు పూలే సహకారంతో 1948 లోనే బాలికల పాఠశాలలను నెలకొల్పి మహిళా విద్యకు శ్రీకారం చుట్టారన్నారు. సీపీఐ జిల్లా కార్యదర్శి కోనాల భీమారావు, సీపీఐ భీమవరం పట్టణ కార్యదర్శి చెల్లబోయిన రంగారావు, జిల్లా సమితి సభ్యులు యేలేటి విజయానంద్, ఆకలి రాము, మహిళా సమాఖ్య నాయకులు నీలాపు భవానీ, ధనాల గంగ,నీలాపు ఎర్రమ్మ,సోమాల భూలోకం,నీలాపు అప్పాయమ్మ,కొండల సాయమ్మ,రౌతు పద్మ,నీలాలు రేణుక,ఉమా మావుళ్ళు తదితరులు పాల్గొని సావిత్రి భాయి పూలే కు నివాళులర్పించారు.

అక్రమ కేసులు బనాయిస్తే శిక్ష తప్పదు

విశాలాంధ్ర-ఏలూరు: ఆనంద వెంకటలక్ష్మి అనే మహిళను అక్రమంగా క్రిమినల్ కేసులో ఇరికించినందుకుగాను నాటి ఏలూరు పోలీసు అధికారులకు, ఆంధ్ర యూనివర్సిటీ, జిల్లా విద్యాశాఖ అధికారులకు మెజిస్ట్రేట్ పి.పరేశ్ కుమార్ జరిమానా విధించారు. జరిమానా చెల్లించకపోతే 15 రోజులు జైలుకు ఎందుకు పంపకూడదో నోటీసులు జారీ చేయాలని సంచలన తీర్పు చెప్పారు. కేసు పూర్వాపరాలు పరిశీలిస్తే పుచ్చా ఆనంద వెంకటలక్ష్మి డిగ్రీ ఉత్తీర్ణత కాకుండానే దొంగ సర్టిఫికెట్ సృష్టించారని, ఆ అర్హతతో టీచర్ ఉద్యోగం సంపాదించి 14 ఏళ్లు పనిచేశారని ఆరోపణలు ఉన్నాయి. పాఠశాల కరస్పాండెంట్‌గా ఆమె భర్త శివరామకుమార్ పనిచేశారు. శివరామకుమార్ ఆమెను ప్రోత్సహించి విద్యాశాఖను, ప్రభుత్వాన్ని మోసగించారని విద్యాశాఖ అధికారులు 2015 జూన్ 10 ఏలూరు 1వ పట్టణ పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేశారు. మొబైల్ కోర్టులో అప్పటి పోలీసులు చార్జిషీట్ దాఖలు చేశారు.1994లో ఆంధ్ర యూనివర్సిటీ నిర్వహించిన బీఏ మూడేళ్ల కోర్సులో సింగిల్ సిట్టింగ్‌లో వెంకటలక్ష్మి ఉత్తీర్ణత సాధించారు. తర్వాత బీఈడీ పూర్తిచేసి 2000లో సెకండరీ గ్రేడ్ టీచర్‌గా ఉద్యోగం సంపాదించి 14 ఏళు పనిచేశారు. అప్పటి డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ స్కూల్స్ విజయ ఏంజిల్ 2015లో దాఖలు చేసిన ఫిర్యాదు ఆధారంగా 2018లో భార్యాభర్తలపై చార్జిషీట్ దాఖలు చేయడంతో ప్రభుత్వం భార్యాభర్తలను ఉద్యోగం నుండి తొలగించింది. సుదీర్ఘకాలం జరిగిన విచారణలో 11 మంది సాక్షులను కోర్టు విచారించింది. అప్పటి టీచర్స్ ఎమ్మెల్సీ ఆర్.సూర్యారావు ఈ విషయంపై సమాచార హక్కు చట్టం ద్వారా ఆంధ్రా యూనివర్సిటీ అధికారులను కోరగా సర్టిఫికెట్ ఒరిజినల్ అని స్పష్టం చేశారు. ఈ కేసును ప్రముఖ న్యాయవాది రోనాల్డ్ రాజు వాదించారు.

నిరుద్యోగులకు ఉద్యోగాల కల్పన లక్ష్యం

విశాలాంధ్ర - భీమవరం టౌను : నిరుద్యోగులకు ఉపాధి కల్పించడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి జగన్ పని చేస్తున్నారని ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ అన్నారు. స్థానిక ఆర్ఆర్ డి ఎస్ గవర్నమెంట్ డిగ్రీ కళాశాలలో ప్రభుత్వం ఆధ్వర్యంలో మంగళవారం మెగా జాబ్ మేళా జరిగింది. ఈ జాబ్ మేళాను ప్రారంభించిన ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్‌కి నిరుద్యోగుల, వారి కుటుంబాల కష్టాలు పూర్తిగా తెలుసునని, అందుకే ఆయన ముఖ్యమంత్రిగా అధికారం చేపట్టిన వెంటనే సచివాలయ వ్యవస్థను ఏర్పాటు చేసి లక్షల మంది నిరుద్యోగులకు ప్రభుత్వ ఉద్యోగ అవకాశాలను కల్పించారన్నారు. ప్రతి నియోజకవర్గంలో కూడా నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలనే లక్ష్యంతో నియోజకవర్గాల వారీగా మెగా జాబ్ మేళాలను ప్రభుత్వం నిర్వహిస్తుందన్నారు ఈ కార్యక్రమంలో ఎంపీపీ పేరిచర్ల విజయ నరసింహారాజు, తోట భోగయ్య, ఏఎస్ రాజు, కొట్టి కుటుంబరావు, గోపిశెట్టి సుబ్బారావు, స్కిల్ డెవలప్మెంట్ జిల్లా అధికారి జీ కృష్ణారెడ్డి, డీఈవో మధుభూషణ్, సీడాప్ పార్థసారథి, ప్లేస్మెంట్ ఆఫీసర్ సిహెచ్ రమేష్, కాలేజీ ప్రిన్సిపల్ ప్రసూన తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబు అంటే ముఖ్యమంత్రి జగన్‌కు భయం

విశాలాంధ్ర - పాలకొల్లు : సభలు, రోడ్లపై ఆంక్షలు విధించడం చుస్తే చంద్రబాబు అంటే జగన్ భయపడు తున్నాడని పాలకొల్లు ఎమ్మెల్యే నిమ్మల రామానాయుడు కీలక వ్యాఖ్యలు చేశారు. మంగళవారం విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే మాట్లా డుతూ ప్రభుత్వ కుట్ర ఫలితమే కందుకూరు, గుంటూరు సంఘటనలు అన్నారు. చంద్రబాబు సభలకు జనాలు పోటెత్తుతుంటే, జగన్ సభలకు ఖాళీ కుర్చీలు కనిపిస్తుండటంతో ముఖ్యమంత్రి జగన్ కు భయం పట్టుకుందన్నారు. ప్రజా గొంతుకను అణిచివేయాలనే ప్రయత్నానికి వ్యతిరేకంగా ఎన్ని కేసులు పెట్టినా, ఎంతమందిని అరెస్టు చేసినా, ఎంత మందిని జైల్లో పెట్టినా లక్షలాదిమందిగా సభలకు వస్తాం, రోడ్డెక్కుతామని ఎమ్మెల్యే నిమ్మల వ్యాఖ్యానించారు.

వృద్ధులకు, వితంతువులకు నూతన వస్త్రాల పంపిణీ

విశాలాంధ్ర-ఉంగుటూరు: ఉంగుటూరు మండలం నాచుగుంట శివారు కొత్తగూడెంలో మెర్సీ మిషన్ వెల్ఫేర్ సొసైటీ వారి ఆధ్వర్యంలో మంగళవారం వితంతువులకు వృద్ధు లకు 60 మందికి నూతన వస్త్రాలు ఉంగుటూరు ఎంపీపీ గంటా శ్రీలక్ష్మి చేతుల మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ శ్రీ లక్ష్మీ మాట్లాడుతూ మెర్సీ మిషన్ వెల్ఫేర్ ఆధ్వర్యంలో పాస్టర్ విజయ కుమార్ చేస్తున్న సేవలు అభినందనీయమన్నారు. నిరంతరం సేవా కార్యక్రమాలు చేస్తూ ఆదర్శంగా మెరిసే మిషన్ వెల్ఫేర్ సొసైటీ ముందు ఉందన్నారు. దాత పాస్టర్ ఏ. విజయ్ కుమార్ మాట్లాడుతూ సేవ చేయడంలోనే అసలైన సంతృప్తిన్నారు. ఈ సందర్భంగా అందరికి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు. అనాధ పిల్లలకు భోజనాలు పెట్టారు. కార్యక్రమంలో రెవ. విజయ్ కుమార్, ఏలేటి సుబ్బారావు, శాంత రాజు ,రవికుమార్, ప్రతాప్, ప్రవీణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ ఆసుపత్రికి స్టూల్స్ వితరణ

విశాలాంధ్ర - పాలకొల్లు: ప్రభుత్వ హాస్పటల్ కు, రోగుల సౌకర్యార్థం, వారు కూర్చోవడానికి స్టూల్స్ ను దాతలు మంగళవారం బహూకరిం చారు. 3స్టూల్స్ ను, పాలకొల్లు లీలా విష్ణు సాయి ఫైనాన్స్ అధ్యక్షుడు నిమ్మల నాగు, 2 స్టూల్స్ ను ముఖ దారమ్మ సేవాసంఘం అధ్యక్షుడు మండెల రజని బహూకరించారు. ఈ కార్యక్రమంలో గవర్నమెంట్ హాస్పిటల్ అడ్వైజరి కమిటీ సభ్యులు చెన్ను విజయ్, చినిమిల్లి గణపతిరావు, హాస్పిటల్ సూపరిండెంట్ గంటా ప్రభాకర్, నరసింహ, సూపరిండెంట్ విజయ కుమారి డాక్టర్ వర్మ, డాక్టర్ భాస్కర్ రావు, హెడ్ నర్స్ లు ఫాతిమాభి, సుజాత, పద్మావతి, మాలమహానాడు జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి పాలపర్తి కృపనాథ్ తదితరులు పాల్గొన్నారు.

ఉంగుటూరుకు కేంద్రం నిధులు రూ.30 లక్షలు

విశాలాంధ్ర-ఉంగుటూరు: కేంద్ర ప్రభుత్వ నిధులు 30 లక్షల రూపాయలు ఉంగుటూరు పంచాయతీకి వచ్చాయని, ఆ నిధులతో కొత్త మంచినీరు పైపులైన్లు వేస్తామని సర్పంచ్ బండారు సింధు మధుబాబు మంగళవారం తెలిపారు. పాడైపోయిన పాతవి మంచినీరు పైపులైన్లు స్థానంలో కొత్త పైపులైన్లు పంచాయతీ ఆధ్వర్యంలో సంక్రాంతి తర్వాత పనులు చేస్తామన్నారు. గ్రామంలో పాతవి పాడైపోయిన పైపులను గుర్తించడం జరిగిందని సర్పంచ్ సింధు మధుబాబు తెలిపారు. రాబోయే వేసవికాలంలో తాగునీరు సమస్య లేకుండా ఇప్పటి నుండే ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామన్నారు.

భవిత కేంద్ర పిల్లలకు మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేయాలి

విశాలాంధ్ర - ముదినేపల్లి : భవిత కేంద్రంలోని దివ్యాంగ పిల్లలకు మధ్యాహ్న భోజనం ఏర్పాటు చేయాలని ముదినేపల్లి ఎంపీడీవో పి.మల్లేశ్వరిని జెడ్పి సీఈవో రవికుమార్ ఆదేశించారు. మండల పరిషత్ కార్యాలయాన్ని జెడ్పి సీఈవో రవికుమార్ ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా భవిత కేంద్రంలో చదువుతున్న ఎనిమిది మంది దివ్యాంగ పిల్లలకు మధ్యాహ్న భోజనం లేకపోవడం గుర్తించి పిల్లలకు సమీప పాఠశాల నుండి భోజనం ఏర్పాటు చేయాలని , మండల పరిషత్ కార్యాలయంలో పలు ఛాంబర్ లను పరిశీలించారు. అనంతరం వాడవల్లి గ్రామంలో చెత్త నుండి సంపద కేంద్రాన్ని పరిశీలించారు. ఎంపీపీ రామిశెట్టి సత్యనారాయణ, కార్యాలయ ఏవో రమణబాబు, సిబ్బంది సూర్యప్రకాశరావ, సుబ్బారావు ఆయన వెంట ఉన్నారు. కార్యాలయ పనితీరుపై సీఈఓ సంతృప్తి వ్యక్తం చేశారు.

5న ముదినేపల్లిలో ఉచిత మెగా వైద్య శిబిరం

విశాలాంధ్ర - ముదినేపల్లి : ఎజిహెచ్ అను గ్రూప్ ఆఫ్ హాస్పిటల్స్ విజయవాడవారి సౌజన్యంతో , శ్రీకృష్ణ మెడికల్ స్టోర్స్ ముదినేపల్లి వారి సహకారంతో ఈనెల 5న ముదినేపల్లి గ్రామపంచాయతీ ప్రక్కన ఉచితంగా వైద్య శిబిరం నిర్వహించనున్నట్లు అనుమార పేర్నిడు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ వైద్య శిబిరంలో గుండె, మెదడు, నరములు, థైరాయిడ్, దంత, ప్రసూతి , గైనకాలజీ సంబంధించిన వైద్యులు పాల్గొంటారని ఈసిజి, బిపి, షుగర్, ఈకో వంటి పరీక్షలు ఉచితంగా చేసి మందులు ఇవ్వనున్నట్లు వీటికి సంబంధించిన వ్యాధులు గలవారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

ఉల్లాసంగా సంక్రాంతి రంగవల్లుల పోటీలు

విశాలాంధ్ర - ముదినేపల్లి : సంక్రాంతి సంబరాల్లో భాగంగా ముదినేపల్లి గౌతమ్ ఉన్నత పాఠశాలలో విద్యార్థినిలకు రంగవల్లుల పోటీలు ఘనంగా నిర్వహించారు. గౌతమ్ విద్యాసంస్థల అధినేత్రి కొత్తూరు తనూజ ఈ పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మన సంస్కృతి , సాంప్రదాయాలను ప్రతిబింబించే ఈ పోటీలలో విద్యార్థినిలు తమ ప్రతిభను కనబరుచుకోవాలన్నారు. ఈ ఏడాది సంక్రాంతి సంబరాలు ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని అన్నారు.అనంతరం విజేతలకు బహుమతులు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ జి. రాజ్యలక్ష్మి , కరస్పాండెంట్ మదన్ కిషోర్ , సీనియర్ ఉపాధ్యాయులు కేవీ సుబ్బారావు , పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

రగ్గుల పంపిణీ

విశాలాంధ్ర - కొయ్యలగూడెం : శీతాకాలంలో పేద ప్రజలు పడుతున్న ఇబ్బందులను గ్రహించి వారికి రగ్గులను పంపిణీ చేయడం జరుగుతుందని ఎల్. ఎస్. ఎం. సంస్థ డైరెక్టర్. ఎం.దేవ సహాయం పేర్కొన్నారు. అచ్యుతాపురం గ్రామపంచాయతీ పరిధి శ్రీరంగపట్నం గ్రామంలో లివింగ్ శాక్రిఫైజ్ స్వచ్ఛంద సేవా సంస్థ ద్వారా 50 మంది వృద్ధులకు,వితంతువులకు రగ్గులు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా దేవ సహాయం మాట్లాడుతూ సంస్థ ద్వారా అనేకమంది పేద ప్రజలకు 25 సంవత్సరాల నుండి ఆంధ్ర, తెలంగాణ రాష్ట్రాలలో అనేక సేవా కార్యక్రమాలు, సహాయ సహకారాలు అందజేశామని తెలిపారు. శీతాకాలం సందర్భంగా గత సంవత్సరం డిసెంబర్ నెలలో1200 మంది పేద ప్రజలకు రగ్గులను పంపిణీ చేయడం జరిగిందన్నారు. సంస్థ ట్రెజరర్ ప్రేమకుమారి మాట్లాడుతూ పేద ప్రజలకు సహాయ సహకారాలు అందించడంలో తమ సంస్థ ముందుంటుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్లు ముమ్మిడి సర్వేశ్వరరావు, కాలింగ రమణ, గ్రామ పెద్దలు గుడి చుట్టి సత్యనారాయణ, ముమ్మిడి రాంబాబు, నీలపాల నారాయణ సంస్థ సభ్యులు డి. కనకరాజు, ఎం .దుర్గాప్రసాద్, బి. కృష్ణ కాంత్ తదితరులు పాల్గొన్నారు.

నిరుపేదల కడుపు కొట్టిన వైసీపీ ప్రభుత్వం

విశాలాంధ్ర - తాడేపల్లిగూడెం : నిరుపేదల ఆకలి తీర్చడానికి తెలుగుదేశం ప్రభుత్వంలో ఏర్పాటు చేసిన అన్న క్యాంటీన్లను వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి వాటిని మూసేసి నిరుపేదల కడుపు కొట్టిందని టిడిపి నియోజకవర్గ ఇన్‌చార్జి వలవల బాబ్జి అన్నారు. మంగళవారం స్థానిక అన్న క్యాంటిన్ వద్ద చిన తాడేపల్లి కి చెందిన పాస్టర్ పరిమి శేషగిరి, ఉషా కుటుంబ సభ్యులు సౌజన్యం తో అన్నదానం నిర్వహించారు. ఈ సందర్భంగా వలవల బాబ్జి మాట్లాడుతూ నవరత్నాల పథకాల పేరుతో పేదలను మోసం చేస్తూ అభివృద్ధి పథకాలను పక్కదోవపట్టించిన ఘనత వైసీపీ ప్రభుత్వానికే దక్కుతుందన్నారు. ఎస్సి,ఎస్టి సబ్ ప్లాన్ నిధులను వారికి అందకుండా సంక్షేమ పథకాల పేరుతో వారి అభివృద్ధిని అడ్డుకుంటుందన్నారు. టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి గొర్రెల శ్రీధర్ మాట్లాడుతూ పేదల పక్షపాతి తెలుగుదేశం అన్నారు. తెలుగుదేశం పాలన కోసం ప్రజలు ఎదురు చూస్తున్నారన్నారు. పేదల సంక్షేమమే ధ్యేయంగా పనిచేసిన తెలుగుదేశం ప్రభుత్వం రానున్న సార్వత్రిక ఎన్నికల్లో విజయం సాధిస్తుందన్నారు. ఈ కార్యక్రమం లో మండల పార్టీ అధ్యక్షులు పరిమి రవికుమార్, పెంటపాడు మండల పార్టీ అధ్యక్షులు కిలపర్తి వెంకట్రావు, డిసిసిబి మాజీ డైరెక్టర్ దాసరి అప్పన్న, నాయకులు వాడపల్లి సుబ్బరాజు, ముప్పిడి రమేష్, మెరుపో సంతోష్, చెప్పుల వాసు తదితరులు ఉన్నారు.

భారీ అన్నసమారాధన

విశాలాంధ్ర-ఉంగుటూరు: ముక్కోటి ఏకాదశి ఉత్సవాల సందర్భంగా మంగళవారం నారాయణపురం కాలవ గట్టు వద్ద ఉన్న దాసాంజనేయ స్వామి ఆలయం ఆవరణలో భారీ ఎత్తున అన్న సమారాధన నిర్వహించారు. నిర్వాహకులు బొబ్బిలి వెంకటరత్నం దంపతులు అన్న సమారాధన ప్రారంభించారు. పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చి స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించారు. ఎమ్మెల్యే పుప్పాల వాసు బాబు సోదరుడు చిన్నబాబు, చేబ్రోలు సొసైటీ చైర్మన్ ఎలిశెట్టి పాపారావు బాబ్జి, మండల వైసీపీ కన్వీనర్ మరడ వెంకట మంగారావు, ఎంపీటీసీ సభ్యుడు బండారు నాగరాజు, ఉప సర్పంచి అడపా శ్రీనివాసరావు, బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షురాలు శరణాల మాలతీ రాణి, జిల్లా మహిళా అధ్యక్షురాలు అడపా శోభారాణి, తదితరులు పాల్గొన్నారు.

ఉంగుటూరులో: ఉంగుటూరు జాతీయ రహదారి పక్కన ఉన్న దాసాంజనేయ స్వామి ఆలయం వద్ద ముక్కోటి ఉత్సవం సందర్భంగా అన్న సమారాధన కార్యక్రమం నిర్వహించారు. పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చి స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించారు. వచ్చిన భక్తులకు నిర్వాహకులు సుంకర వెంకట్రావు తగిన ఏర్పాట్లు చేశారు.

ప్రశ్నిస్తే దాడులు చేయటం దారుణం

విశాలాంధ్ర- ఉంగుటూరు: ప్రశ్నిస్తే దాడులు చేయడం దారుణమని ఉంగుటూరు నియోజకవర్గం జనసేన పార్టీ ఇన్‌చార్జి ధర్మరాజు పేర్కొన్నారు. మంగళవారం ఉంగుటూరు జనసేన పార్టీ కార్యాలయం వద్ద నియోజకవర్గ స్థాయిలో దళిత యువత ఆధ్వర్యంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో దళితుల పథకాలను రద్దు చేసిన ఏకైక ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి అని విమర్శించారు. ప్రజల్లో ఆదరణ కోల్పోతుండటంతో ప్రతిపక్ష నాయకులు పై దాడులు చేయడం సిగ్గుచేటు అన్నారు. మహాసేన రాజేష్ ప్రభుత్వ పనితీరును నాయకుల అవినీతిని ప్రశ్నిస్తూ ఎప్పటికప్పుడు వారి బండారంబయట పెడుతుండటంతో ఆందోళన చెంది దాడులకు దిగుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ జిల్లా సంయుక్త కార్యదర్శి గంగమోలు చిన్న రత్తయ్య గారు, ఇల్లిందల సురేష్, మీసాల ప్రసాద్ బోనాల నారాయణ, కొమ్ము పెద్దిరాజు,వడ్డీ వెంకట్, దౌలూరి సునీల్, పాకా ప్రేమ్ కుమార్, మూదునూరి ప్రసాద్, తోట పవన్, గెద్దం వెంకటేష్, బోయిన రాంబాబు జనసైనికులు తదితరులు పాల్గొన్నారు.

పీఎంశ్రీకి ఎంపికైన తాడేపల్లి గురుకుల పాఠశాల

విశాలాంధ్ర - తాడేపల్లిగూడెం రూరల్ : కేంద్ర ప్రభుత్వ నిధులతో విద్య, మౌలిక వసతులు అందించి విద్యార్థులను అత్యున్నత స్థానంలో నిలిపేందుకు ఏర్పాటు చేసిన పియంశ్రీ విద్యాపథకానికి పెదతాడేపల్లిలోని అంబేద్కర్ గురుకుల పాఠశాల ఎంపికయ్యిందని రాష్ట్ర స్కూల్ ఎడ్యుకేషన్ డిప్యూటి డైరెక్టర్ గంగాభవాని అన్నారు. మంగళవారం గురుకుల పాఠశాలను పరిశీలించి విద్యార్థులకు అందుతున్న భోజన వసతి మౌలిక సదుపాయాలు, కంప్యూటర్ విద్య, త్రాగునీటి సదుపాయం, విద్యాబోధన తదితర అంశాలను పరిశీలించి విద్యార్థులను అడిగి తెలుసుకుని సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా స్కూల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ గంగాభవాని మాట్లాడుతూ కేంద్ర విద్యాశాఖ ఆధ్వర్యంలో నిర్వహించే నవోదయ పాఠశాలల మాదిరిగా రాష్ట్రంలోని కొన్ని పాఠశాలలకు అత్యున్నత ప్రమాణాలతో కూడిన విద్య బోధన, సాంకేతిక పరిజ్ఞానం, మౌళిక వనరులు సమకూర్చేందుకు పియంశ్రీకి ప్రభుత్వ పాఠశాలను ఎంపిక చేయడం జరిగిందని తెలిపారు. దీనిలో భాగంగా పెదతాడేపల్లిలోని అంబేద్కర్ గురుకుల పాఠశాలకు పియంశ్రీ పథకానికి ఎంపిక కావడంతో రాష్ట్ర పరిశీలకులుగా తాము పరిశీలించినట్లు తెలిపారు. కార్పొరేట్ పాఠశాలలకు ధీటుగా డిజిటల్ విద్య, నైపుణ్యాభివృద్ధితో కూడిన ఉ పాధ్యాయుల సహకారంతో ఈ పథకం ద్వారా విద్యా బోధన అందుతుందన్నారు. ఈ కార్యక్ర మంలో అసిస్టెంట్ ప్రాజెక్ట్ కో ఆర్డినేటర్ పి. శ్యామ్ సుందర్, మండల విద్యాశాఖ అధికారి వి. హనుమ, పాఠశాల ప్రిన్సిపాల్ బి. రాజారావు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, వి.ఆర్.వి.లు పాల్గొన్నారు.

బైరి నరేష్ పై చర్యలు తీసుకోవాలి

విశాలాంధ్ర - కొయ్యలగూడెం : హర హర సుతుడు శ్రీ అయ్యప్ప స్వామి జన్మ రహస్యాలు పై అనుచిత వ్యాఖ్యలు చేసిన బైరి నరేష్ పై చట్టపరంగా చర్యలు

తీసుకోవాలని కోరుతూ కొయ్యలగూడెంలో జాతీయ రహదారిపై కొయ్యలగూడెం మండల అయ్యప్ప స్వామి సంఘాల హిందూ భక్తులు నిరసన కార్యక్రమం చేపట్టారు. హిందువులు ఆరాధ్య దైవంగా కొలిచే అయ్యప్ప స్వామి పై అనుచిత వ్యాఖ్యలు చేసిన బైరి నరేష్ ను కఠినంగా శిక్షించాలని, ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో హిందూ భక్తులంతా పాల్గొన్నారు.

గ్రామాలలో ఫ్యామిలీ డాక్టర్ సేవలను విస్తృతంగా అందించాలి

విశాలాంధ్ర - భీమవరం : ఫ్యామిలీ డాక్టర్ సేవలను గ్రామాలలో విస్తృతంగా అందించాలని జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి కోరారు. మంగళవారం స్థానిక జిల్లా కలెక్టర్ ఛాంబర్ నందు గ్రామస్థాయిలో ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమాన్ని అత్యుత్తమంగా నిర్వహించిన డాక్టర్లను జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి అభినందించారు. గ్రామ స్థాయిలో ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమం ద్వారా ఉత్తమ సేవలు అందిస్తున్న డాక్టర్లను ప్రోత్సహించేందుకు ప్రతినెల రాష్ట్రస్థాయిలో డాక్టర్లను ఎంపిక జ్ఞాపికలను అందజేయడం జరుగుచున్నది. డిసెంబర్ నెలలో పశ్చిమగోదావరి జిల్లాకు రాష్ట్రస్థాయిలో ఎంపిక చేయబడిన ఐదు మంది డాక్టర్లకు జిల్లా కలెక్టర్ చేతుల మీదుగా జ్ఞాపికలను అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమంలో పరీక్షలు చేయించు కుంటున్న వారి సంఖ్యలో ప్రతినెల పెరుగుదల ఉండాలన్నారు.

రక్తహీనత పరీక్షలను నిర్వహించి అవసరమైన వారికి మందులను అందజేయాలన్నారు. ఇప్పటికే గుర్తించిన హై రిస్క్ ప్రెగ్నెన్సీలలో ఈ నెలలో డెలివరీ అయ్యేవాళ్ళు 17 మంది ఉన్నారని, వారిలో ఇప్పటికే 14 మంది డెలివరీ కాగా ముగ్గురు డెలివరీ కావాల్సి ఉందని వారి ఆరోగ్య పరిస్థితులను ఎప్పటికప్పుడు పరిశీలించి తగు సూచనలు చేయడంతో పాటు, సుఖ ప్రసవం అయ్యేలా జాగ్రత్తలు వహించాలన్నారు.

ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమం ద్వారా జ్ఞాపికలను అందుకున్న వారిలో పి. హెచ్.సి ల వారీగా పెదకాపవరం, ఇరగవరం, ఆలమూరు, ఉండి, పెనుమంట్ర లలో పనిచేస్తున్న డాక్టర్ ఎస్.కె సద్దాం హుస్సేన్, డా.మౌనిక, డా.ప్రదీప్ కుమార్ డా.ధర్మ తేజ, డా.వై అనూష ఉన్నారు.ఈ కార్యక్రమంలో డిఎం అండ్ హెచ్ ఓ డి.మహేశ్వరరావు, అడిషనల్ డి ఎం అండ్ హెచ్ ఓ భాను నాయక్ పాల్గొన్నారు.

వ్యాపార వర్గాలపై భారం మోపిన ప్రభుత్వం

విశాలాంధ్ర-నూజివీడు: వ్యాపార వర్గాలకు జగన్‌రెడ్డి ప్రభుత్వం ఏ విధమయిన లబ్ది చేకూర్చిందో తెలపాలని తెలుగుదేశం ఏలూరు పార్లమెంట్ వాణిజ్య సెల్ అధ్యక్షులు కెకె.బాబు, నూజివీడు నియోజకవర్గ తెలుగుదేశం ఇన్‌ఛార్జ్ ముద్దరబోయిన వెంకటేశ్వరరావు ప్రశ్నించారు. మంగళ వారం ఇదేం ఖర్మ కార్యక్రమాన్ని నూజివీడు పట్టణంలో వ్యాపార వర్గాలతో కలిసి నిర్వహించారు.ఈ నాయకులు మాట్లాడుతూ ఏ వ్యాపారమయిన ప్రజల జీవనప్రమాణాలు బాగుంటేనే ముందుకు వెళుతుందని కాని రాష్ట్రంలో అటువంటి పరిస్థితులు లేవని విమర్శించారు.ఇబ్బందులలో వున్న వ్యాపారులకు ప్రోత్సాహకాలు అందించకుండా పన్నుల పేరుతో నష్టం చేకూర్చేలా ప్రభుత్వం వ్యవహరిస్తోందన్నారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ వాణిజ్య విభాగం అధ్యక్షులు చిన్నం సత్యనారాయణ,కందుల సత్యనారాయణ,పైడి హేమకుమార్,మాటూరి కిషోర్,నూజివీడు పట్టణ పార్టీ అధ్యక్షులు మల్లిశెట్టి జగదీష్,మండల తెలుగుదేశం అధ్యక్షులు ముసునూరు రాజా తదితరులు పాల్గొన్నారు.

మినుము ఈక్రాప్ నమోదును పూర్తి చేయండి

విశాలాంధ్ర-మండవల్లి: రబీ మినుము పంటకు ఈక్రాప్ సకాలంలో పూర్తి చేయాలని వ్యవసాయశాఖ సహాయ సంచాలకురాలు జి.వెంకటమణి అన్నారు. మండల వ్యవసాయ కార్యాల యంలో గ్రామవ్యవసాయ సహాయకులకు శిక్షణా కార్యక్రమం ఏడిఏ ఆధ్వర్యంలో మంగళవారం జరిగింది. ఈసందర్భంగా ఏడిఏ మాట్లాడుతూ ధాన్యం కొనుగోలులో రైతులకు ఇబ్బందులు లేకుండా చూడాలని, పిఎం కిసాన్ సాయం పొందగోరే రైతులు ఈకెవైసి చేయించుకునేలాగా చైతన్యం చేయాలని విఎఎలకు సూచించారు.ఏవో షేక్‌జరీనా మాట్లాడుతూ సిసిఆర్‌సి కార్డు తీసుకున్న అయిదుగురు రైతులను ఒక జెఎల్‌జి గ్రూప్‌గా చేసి బ్యాంకుల నుండి రుణాలు ఇప్పించాలని విఎఎలకు వివరించారు. కార్యక్రమంలో విఎఎలు పాల్గొన్నారు.

8న బ్రాహ్మణ సేవా సమాఖ్య రాష్ట్ర కార్యవర్గం సమావేశం

విశాలాంధ్ర - పాలకొల్లు: కాకినాడ శ్రీ బాల త్రిపుర సుందరి ఆలయంలో ఈనెల 8న ఆపన్న ప్రదీపన బ్రాహ్మణ సేవా సమాఖ్య (ఏపీ బీఎస్‌ఎస్‌ఎస్) రాష్ట్ర కార్యవర్గ సమావేశాన్ని నిర్వహిస్తున్నట్లు ఆ సంఘ మహిళా విభాగం రాష్ట్ర అధ్యక్షురాలు నిట్టల వెంకట శివ శైలజ మంగళవారం మీడియాకు తెలిపారు. పాలకొల్లులో ఆమె విలేకరులతో మాట్లాడుతూ, ఈ సమావేశానికి రాష్ట్ర అధ్యక్షుడు జ్వాలాపురం శ్రీకాంత్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యనమండ్ర సాయి సురేష్ హాజరవుతారని తెలిపారు. కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

బండివారిగూడెం విద్యార్థిని నవోదయకు ఎంపిక

విశాలాంధ్ర-టి.నరసాపురం : మండలంలోని బండివారిగూడెం ప్రాథమికోన్నత పాఠశాలలో 5వ తరగతి చదువుతున్న విద్యార్థిని కొలుకులూరి వైష్ణవి జవహర్ నవోదయ లో 6వ తరగతిలో ప్రవేశానికి ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె. శ్రీనివాస్ మంగళవారం ఒక ప్రకటన లో తెలిపారు. స్థానిక పాఠశాలలో 5వ తరగతి చదువుతున్న వైష్ణవి ఇటీవల వెలువడిన రెండో జాబితా ఫలితాల్లో నవోదయకు 6వ తరగతి ప్రవేశానికి అర్హత సాధించినట్లు ఆయన తెలిపారు. విద్యార్థినిని స్థానిక సర్పంచ్ నాళం శిరీష,ఎంపిటిసి సభ్యురాలు చింతం నాగమణి పాఠశాల సిబ్బంది గ్రామ పెద్దలు వైష్ణవిని అభినందించారు.

వైసీపీకి ఓటమి భయం

విశాలాంధ్ర - ఏలూరు : టీడీపీ అధినేత చంద్రబాబు సభలకు అశేష జనవాహిని రావడంతో జీర్ణించుకోలేక వైసీపీ ప్రభుత్వం సభలు, ర్యాలీలు నిర్వహించకూడదని ఆంక్షలు విధించిందని ఏలూరు అసెంబ్లీ నియోజకవర్గ టీడీపీ ఇంఛార్జీ బడేటి చంటి విమర్శించారు. వైసీపీకి ఓటమి భయం పట్టుకుందనడానికి ఈ జీఓ నే ఉదాహరణ అని ఆయన ఎద్దేవా చేశారు. ఏలూరులోని 35వ డివిజన్ 12 పంపుల సెంటర్ వద్ద టీడీపీ చేపట్టిన ఇదేం ఖర్మ మన రాష్ట్రానికి కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన రచ్చబండ కార్యక్రమంలో బడేటి చంటి పాల్గొని, ప్రజా సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వారి అభిప్రాయాలను సేకరించారు. ఈ సందర్భంగా బడేటి చంటి మాట్లాడుతూ ప్రజా సమస్యలపై ప్రభుత్వాన్ని ప్రశ్నించే గొంతుకలను అణగద్రొక్కేందుకు ప్రభుత్వం జీఓ నెం.1 ను తీసుకొచ్చిందని ఆరోపించారు. జగన్ ప్రభుత్వానికి అంతిమకాలం దగ్గరపడిందని, అందుకే ఇటువంటి నిరంకుశ నిర్ణయాలు తీసుకుంటున్నారని ఆయన విరుచుకుపడ్డారు. రాష్ట్రంలో వైసీపీ అధికారంలోకి వచ్చినప్పటి నుండి అవినీతి, అరాచక, భూకబ్జాల పాలన కొనసాగుతోందని విమర్శించారు. ఎన్నికల ముందు పలు హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన జగన్మోహన్ రెడ్డి అన్ని వర్గాల ప్రజలను మోసం చేశారని ధ్వజమెత్తారు. రూ.3 వేలు పెన్షన్ ఇస్తానని చెప్పి, మాట మార్చి విడతల వారీగా పెంచుతూ వచ్చారని, ఇప్పుడు ఉన్న పెన్షన్లనే తీసివేస్తున్నారని ఆరోపించారు. రాష్ట్రానికి పట్టిన ఖర్మ పోవాలంటే తెలుగుదేశం పార్టీని అధికారంలోకి తీసుకురావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కొల్లేపల్లి రాజు, క్లస్టర్ ఇంఛార్జీ బొరోతు బాలాజీ, డివిజన్ ఇంచార్జ్ అలజింగి శ్రీనివాసరావు, బోర ప్రసాద్, భీమవరపు పాపారావు, బంక రామ్మోహన్రావు, తంగేటి మనోహర్, కాగాని సురేష్, ఆకుల రంగారావు, శాషిపు వెంకటేశ్వరరావు, లొట్టి రమేష్, ఈదుబిల్లి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా సావిత్రిబాయి పూలే జయంతి

విశాలాంధ్ర - పాలకొల్లు: పాలకొల్లు ఆర్టిస్ట్ అండ్ పెయింటర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పట్టణంలోని గాంధీ బొమ్మల సెంటర్లో సావిత్రిబాయి పూలే జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి అంతర్జాతీయ చిత్రకారుడు మార్లపూడి ఉదయ్ కుమార్ హాజరయ్యారు. సావిత్రిబాయి పూలే చరిత్రను తెలిపే విధంగా చిత్రాలను అక్కడికక్కడే పెయింటింగ్ చేశారు. ఈ చిత్రకళా ప్రదర్శన అందరినీ ఆకట్టుకుంది. ఈ కార్యక్రమంలో సంఘ అధ్యక్షులు పి.రమణారెడ్డి, కార్యదర్శి జి సత్తిబాబు, బాలు ఆర్ట్స్, నీల్ కమల్ ఆర్ట్స్, భద్రం, ఎస్ కే డి రవి, సాయికృష్ణ ఆర్ట్స్, శంకరం ఆర్ట్స్, జెస్సి ఆర్ట్స్, నాగేంద్ర ఆర్ట్స్ అసోసియేషన్ సభ్యులు పాల్గొన్నారు.

కొయ్యలగూడెంలో : మహిళలు సావిత్రిభాయిని ఆదర్శంగా తీసుకోవాలని బీసీ సంఘం అధ్యక్షులు వెలగల దుర్గారావు పేర్కొన్నారు. స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల వద్ద మంగళ వారం సావిత్రిబాయి పూలే జయంతిని రచయిత్రి కీర్తిశేషులు ఏవిడి సత్యనారాయణమ్మ,

కుమార్తె వెంకటరమణ ఆధ్వర్యంలో జూనియర్ కళాశాల విద్యార్థుల మధ్య ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులుగా విచ్చేసిన వక్తలు మాట్లాడుతూ సావిత్రిబాయి పూలేని ఆదర్శంగా తీసుకోవాలని, ప్రతి మహిళ చదువుకోవాలన్నారు. అట్టడుగు వర్గాల మహిళలకు చదువు సంపద వంటి సమస్త హక్కులు నిరాకరింపబడిన దేశంలో ఆనాటి సమాజపు కట్టుబాట్లను సాంప్రదాయాలను ఆధిపత్య వర్గాలను ధిక్కరించి భారతదేశపు మొట్టమొదటి ఉపాధ్యాయురాలిగా పాఠశాలలు ప్రారంభించి, భారతదేశ సంఘసంస్కర్త ఉపాధ్యాయినిగా , రచయిత్రి సావిత్రిబాయి పూలే పేరు ప్రఖ్యాతలు తెచ్చుకున్నారని పేర్కొన్నారు. అనంతరం మహిళ ఉపాధ్యాయులను సత్కరించారు. ఈ కార్యక్రమంలో గాడిచర్ల సోమేశ్వరరావు, తాడిగడప ఆంజనేయరాజు, మద్దిబోయిన శ్రీను, తగరం కిరణ్ కుమార్, పంది శ్రీను, ఏవీ సీతారామరాజు, కళాశాల ఉపాధ్యాయులు జ్యోతి కిరణ్మయి, హిమబిందు, సుజాత, అనంతలక్ష్మి, శ్రీనివాసరావు, పలువురు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

జంగారెడ్డిగూడెంలో భారతదేశ మొట్టమొదటి మహిళా ఉపాధ్యాయిని, సంఘసంస్కర్త సావిత్రిబాయి పూలే సేవలు ఎనలేనివని టీడీపీ రాష్ట్ర కార్యదర్శి,బీసీ ఎస్ సి, ఎస్ టి మైనార్టీ హక్కుల ఐక్యవేదిక రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ దాసరి శ్యామ్ చంద్ర శేషు అన్నారు. సావిత్రి బాయి పూలే జయంతి సందర్భంగా

మంగళవారం బీసీ, ఎస్ సి, ఎస్ టి, మైనార్టీ హక్కుల ఐక్యవేదిక ఆధ్వర్యంలో స్థానిక హెచ్. డి. ఆర్ .త్రివేణి ప్రసాద్ జూనియర్ కళాశాలలో బీసీ నాయకుడు చిట్టిబోయిన రామలింగేశ్వర రావు అధ్యక్షతన జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు . ఈ కార్యక్ర మానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన డాక్టర్ దాసరి శ్యామ్ చంద్ర శేషు సావిత్రి బాయి పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ సమాజంలో రుగ్మతలు తొలగిపోవాలంటే మూఢ నమ్మకాలు చెదిరిపోవాలంటే అది విజ్ఞానం ద్వారానే సాధ్యమవుతుందని అన్నారు. .ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ హెచ్ బి ఆర్ ప్రసాద్,తెలుగు యువత నాయకుడు కోనేటి చంటి, టిఎన్‌టియుసి పట్టణ అధ్యక్షుడు కొంచాడ ప్రసాద్ ,ఏలూరు జిల్లా తెలుగు మహిళా కార్యదర్శి గుల్లపూడి శ్రీదేవి ,తెలుగు యువత నాయకులు చిత్తపురి దుర్గేష్, మల్లిపూడి నవీన్, ఎస్సీ నేత తాళ్లూరి వెంకటేశ్వరరావు, లోవా ప్రసాద్ అధిక సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

సీఎం సభకు తరలివెళ్ళిన జనం

విశాలాంధ్ర - సీతానగరం : మండలం నుండి సీఎం సభకు జనం తరలివెళ్లారు. సీతానగరం మండ లంలో అన్ని గ్రామాల నుండి వైసీపీ నాయకుల ఆధ్వర్యంలో భారీగా ప్రజలు రాజమహేంద్రవరం ఆర్ట్స్ కళాశాలలో సీఎం జగన్మోహన్ రెడ్డి ముఖ్య అతిథిగా నిర్వహించిన పెన్షన్ కానుక సభకు తరలి వెళ్ళారు. వీరికి మండల నాయకులు, ఆయా గ్రామాల వైఎస్ఆర్సీపీ నాయకులు సమన్వయం చేసుకుంటూ ప్రయివేటు పాఠశాల, ఏపిఎస్ఆర్టిసి బస్సులలో డ్వాక్రా, ఉపాధి హామీ, పెన్షన్ లబ్దిదారులు, సామాన్య ప్రజలు సభకు తరలి వెళ్ళి హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ జ్యోత్స్న, జెడ్పీటీసీ చలమల వెంకటలక్ష్మి సూజిరాజు తదితరులు పాల్గొన్నారు.

10వ డివిజన్‌లో గడపగడపకు ప్రభుత్వం

విశాలాంధ్ర - కాకినాడ : 10వ డివిజన్ దుమ్ములపేటలో మంగళవారం గడపగడపకు మన ప్రభుత్వం నిర్వహించారు. కౌడ ఛైర్‌పర్సన్ రాగిరెడ్డి చంద్రకళాదీప్తికుమార్, మాజీ మేయర్ సుంకర శివప్రసన్నసాగర్, కమిషనర్ కె రమేష్, ఇతర అధికారులు, నాయకులు ఇంటింటికి వెళ్ళి ప్రజా సమస్యలు అడిగి తెలుసుకున్నారు. మూడున్నరేళ్ళ ప్రభుత్వ పాలనలో ప్రజలకు అందించిన లబ్దిని వివరించారు. ఈ సందర్భంగా ఆయా ప్రాంతాల ప్రజలు పలు సమస్యలను వీరి దృష్టికి తీసుకురాగా సత్వరమే పరిష్కరించాల్సిందిగా అక్కడే ఉన్న అధికారులకు సూచించారు. కౌడ ఛైర్‌పర్సన్ చంద్రకళాదీప్తి మాట్లాడుతూ ఎన్నికల్లో ఇచ్చిన ప్రతీ ఒక్క హామీని నెరవేర్చి ఇంకా సమస్యలు ఏమైనా ఉంటే తెలుసుకోవాలనే లక్ష్యంతోనే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి గడపగడపకు మన ప్రభుత్వం ఏర్పాటు చేశారన్నారు. మాజీ మేయర్ సుంకర శివప్రసన్నసాగర్ మాట్లాడుతూ సంక్షేమ పథకాలను అమలు చేయడంలో ఏపీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి దేశంలోని ఇతర రాష్ట్రాలకు కూడా ఆదర్శంగా నిలిచారన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్‌కమిటీ డైరెక్టర్ వాసుపల్లి కృష్ణ, మాజీ డిప్యూటీ మేయర్‌లు మీసాల ఉదయ్ కుమార్, పసుపులేటి వెంకటలక్ష్మి, స్థానిక నాయకులు మోసా పేతూరు, ఎరిపల్లి సీతారామ్, తిరిధి జగన్నాథం, మాజీ కార్పొరేటర్లు నల్లబిల్లి సుజాత, చవ్వాకుల రాంబాబు, కర్రి శైలజ, కొప్పనాతి సత్యనారాయణ, కంపర బాబి, నగర బీసీసెల్ అధ్యక్షుడు పేర్ల రజనీకుమార్, డిఈ మాధవీ తదితరులు పాల్గొన్నారు.

ఆధార్ అప్‌డేట్ చేసుకోవాలి : కలెక్టర్

విశాలాంధ్ర - భీమవరం : ఆధార్ నమోదు చేసుకుని 10 సంవత్సరాలు దాటిన ప్రతి ఒక్కరు ఆధార్ అప్ డేట్ చేసుకోవాలని జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి తెలిపారు. మంగళవారం స్థానిక కలెక్టరేట్ జిల్లా కలెక్టర్ ఛాంబర్ నందు జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జిల్లా స్థాయి ఆధార్ మానిటరింగ్ కమిటీ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజల జీవనశైలిలో ఆధార్ ప్రధాన అంశంగా మారిందన్నారు. 10 సంవత్సరాల క్రితం ఆధార్ పొంది అనంతరం అప్ డేట్ చేయించకపోతే ఇప్పుడు జిల్లాలో ఏర్పాటు చేసిన సెంటర్లు ద్వారా అప్ డేట్ చేసుకోవాలన్నారు.ఆధార్ పొందడం ద్వారా ఒక దేశం ఒక రేషన్ కార్డ్ కార్యక్రమం కింద లబ్ధిదారులు దేశంలో ఎక్కడి నుండైనా రేషన్ పొందడం, సులభంగా బ్యాంక్ ఖాతాను తెరవడం, దాదాపు ఒక వెయ్యి ప్రభుత్వ పథకాలు, కార్యక్రమాలు ప్రయోజనాలను లబ్ధిదారులు పొందడం, సులభంగా మొబైల్ సిమ్, వివిధ స్కాలర్ షిప్ లు పొందడం, తప్పిపోయిన కుటుంబ సభ్యులను ఆధార్ సాయంతో తిరిగి వారి కుటుంబాలతో కలపడం, ఆదాయపు పన్ను చెల్లింపుదారులైతే ఐ.టి రిటర్నులను సులభంగా ఇ-వెరిఫై చేయడం వంటి ప్రయోజనాలను పొందవచ్చన్నారు. 0-5 సంవత్సరాలలోపు పిల్లలకు ఆధార్ అప్ డేట్ మార్చి 2023 వరకు ఉచితంగా చేయబడుతుందన్నారు. ఏప్రిల్ ఒకటి నుండి నిర్దీత రుసుము చెల్లించాల్సి ఉంటుందన్నారు. అప్ డేట్ చేసుకోకపోతే ఆధార్ వినియోగానికి ఆటంకం కలుగుతుందన్నారు. జిల్లాలో 515 సచివాలయాలు ఉండగా ప్రతి ఐదు సచివాలయాలు పరిధిలో ఒకటి చొప్పున 103 ఆధార్ సెంటర్లు అందుబాటులో ఉంచడం జరిగిందన్నారు. వీటితో కలిపి జిల్లాలో మొత్తం 384 ఆధార్ సెంటర్లు వినియోగంలో ఉన్నాయన్నరు. ప్రైవేట్, ప్రభుత్వ ఆసుపత్రులలో బిడ్డ పుట్టిన వెంటనే ఆధార్ నమోదుకు ప్రత్యేక సెంటర్లను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఈ సమావేశంలో జిల్లా జాయింట్ కలెక్టర్ జె.వి మురళి, ఆధార్ మానిటరింగ్ కమిటీ కన్వీనర్ అండ్ జిల్లా జిఎస్ డబ్ల్యూఎస్ ఆఫీసర్ కెసిహెచ్ అప్పారావు, యు డి ఎ ఐ అసిస్టెంట్ మేనేజర్ బి.వరప్రసాద్, ఇ-గవర్నెన్స్ జిల్లా కోఆర్డినేటర్ ఎం. హేమ శేఖర్, కమిటీ సభ్యులు బి.సుజాత రాణి, వేణుగోపాల్, డి.మహేశ్వరరావు, ఆర్.వి రమణ, తదితరులు పాల్గొన్నారు.

వైఎస్సార్ పెన్షన్‌కు కొత్తగా 7,123 మంది

- జిల్లా కలెక్టర్ పి. ప్రశాంతి

విశాలాంధ్ర - భీమవరం : జిల్లాలో వైఎస్సార్ పెన్షన్ కానుక జిల్లాలో అర్హులైన 2, 22, 974 మంది పింఛన్ లబ్దిదారులకు రూ.60కోట్ల84 లక్షలు లబ్ధి దారులకు అందించుట జరిగిందని జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి అన్నారు.జిల్లాలో వైఎస్సార్ పెన్షన్ కానుక కింద కొత్తగా 7,123 మందికి లబ్ధి కలగజేయడం జరిగిందని జిల్లా కలెక్టరు తెలిపారు.తూర్పుగోదావరి జిల్లా రాజమహేంద్రవరం నుంచి మంగళవారం పెన్షన్ పెంపు వారోత్సవాల్లో రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో భీమవరం కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి వైఎస్సార్ పెన్షన్ కానుక వారోత్సవాల్లో జిల్లా కలెక్టర్ పి. ప్రశాంతి, భీమవరం శాసనసభ్యులు గ్రంధి శ్రీనివాస్ భీమవరం ఎంపీపీ పేరిచర్ల విజయ నరసింహరాజు, డీసీఎంఎస్ చైర్మన్ వేంద్ర. వెంకటస్వామి, జిల్లా వ్యవసాయ సలహా మండలి సభ్యులు కొట్టి.కుటుంబ రావు,డిఆర్డీఏ పిడి వేణుగోపాల్ ,డి ఎల్ డి వో కే సి హెచ్ .అప్పారావు, పింఛన్ లబ్ధిదారులు, తదితరులు పాల్గొన్నారు.పెన్షన్ లబ్దిదారులు వైఎస్సార్ పెన్షన్ కానుకను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా పెన్షన్ లబ్దిదారులకు రూ.60.84 కోట్ల మెగా చెక్కును జిల్లా కలెక్టర్, భీమవరం శాసనసభ్యులు గ్రంధి శ్రీనివాస్ తదితరులు అందజేశారు. పెన్షన్ డబ్బులను వృద్ధులకు అందించారు.

3 నుంచి వైఎస్సార్ పెన్షన్ కానుక పెంపు వారోత్సవాలు

విశాలాంధ్ర - ఏలూరు : ఏలూరు జిల్లా లో 2,30,857 మందికి సంబంధించి పెన్షన్ రూ.2500 నుండి రూ.2750 లకు పెంపుతో పాటు, 8,092 మందికి కొత్త పెన్షన్లు మంజూరు చేయడము జరిగిందనీ జిల్లా జాయింట్ కలెక్టర్ పి.అరుణ్ బాబు చెప్పారు.మంగళవారం రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్ రాజమండ్రిలో వైఎస్సార్ పెన్షన్ కానుక వారోత్సవాలు కార్యక్రమాన్ని ప్రారంభించగా, ఏలూరు జిల్లా కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ సమావేశ మందిరం నుంచి జిల్లా జాయింట్ కలెక్టర్ పి.అరుణ్ బాబు,డి ఆర్.డి. ఏ పిడి ఆర్.విజయరాజు,ఏలూరు నగర పాలక సంస్థ అడిషనల్ కమిషనర్ బాపిరాజు ,పలువురు పెన్షన్ దారులు,తదితరులు వీక్షించారు.అనంతరం కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ సమావేశ మందిరంలో కొత్తగా మంజూరీ అయిన వారికి జాయింట్ కలెక్టర్ పి.అరుణ్ బాబు పెన్షన్లు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో 2,30,857 మంది పెన్షన్లకు పెంచిన మొత్తం కింద ప్రతి నెలా అదనంగా రూ.6.34 కోట్లు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు. వీటితోపాటు జిల్లాలో మిగిలిన పెన్షన్ల తో కలిపి మొత్తము 2,73,866 మందికి రూ.75.89 కోట్లు జనవరి 1వ తేదీ నుండి పంపిణీ చేయడం జరుగుతుందన్నారు.డిఆర్ డిఏ పిడి ఆర్.విజయరాజు మాట్లాడుతు జిల్లాలో నేటి నుంచి పెన్షన్ వారోత్సవాలు నిర్వహించడం జరుగుతుందన్నారు.

అట్టడుగు వర్గ మహిళల ఆశాజ్యోతి సావిత్రిబాయిపూలే

విశాలాంధ్ర - కాకినాడ : సావిత్రి భాయి పూలే జయంతి సందర్భంగా కరప మండలం పెద్దాపురప్పాడు జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలో అసోసియేషన్ ఆఫ్ అలయన్స్ క్లబ్స్ ఇంటర్నేషనల్ స్వాతి హెల్పింగ్ హ్యాండ్స్ కాకినాడ, హెల్త్ అవేర్ సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో క్లబ్ అధ్యక్షులు అలై ముద్దన వెంకటేష్ అధ్యక్షతన సావిత్రిబాయి పూలే జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అలయన్స్ క్లబ్స్ ఇంటర్నేషనల్ కమిటీ చైర్మన్, హెల్త్ అవేర్ అధ్యక్షులు అలై డా చప్పిడి వెంకటేశ్వరరావు, విశిష్ట అతిథిగా డిస్ట్రిక్ట్ వైస్ గవర్నర్ అలై వనుం శ్రీనివాసరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ చప్పిడి మాట్లాడుతూ భారతదేశంలో మొట్టమొదటి మహిళ ఉపాధ్యాయురాలైన సావిత్రిబాయి పూలే సేవలు చిరస్మరణీయమని, అట్టడుగు వర్గాల ప్రజల, ముఖ్యంగా మహిళల హక్కుల సాధన కోసం పోరాడి ఉన్నత విద్య వల్లే హక్కుల సాధన సాధ్యమని మహిళల విద్యాభివృద్ధికి కృషి చేసిన సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించడం చాలా ఆనందంగా ఉందని అన్నారు. విశిష్ట అతిథి అలై వనుం శ్రీనివాసరావు మాట్లాడుతూ సావిత్రి భాయి పూలే చేసిన పోరాటాల వల్లనే ఈరోజు సమాజంలో స్త్రీలు గౌరవింపబడుతున్నారని, భారతదేశ రాష్ట్రపతిగా ఈరోజు ఒక స్త్రీ ఉన్నదంటే దానికి ఒక రకంగా సావిత్రిబాయి పూలే వంటి మహనీయుల త్యాగాల కారణమని అన్నారు. ఎన్సిసి మాస్టర్ తెలగని వెంకట్రావు మాట్లాడుతూ విద్యార్థులందరూ సావిత్రిబాయి పూలే వంటి మహనీయులను ఆదర్శంగా తీసుకుని ముందుకు వెళ్లాలని కోరారు.కార్యక్రమంలో పెద్దాపురప్పాడు ప్రభుత్వ పాఠశాలలో పనిచేస్తున్న 15 మంది ఉపాధ్యాయురాలులను సత్కరించడం జరిగింది. కార్యక్రమంలో స్కూలు ప్రధానోపాధ్యాయులు ఎస్ఎస్ఎస్ఎస్ శ్రీనివాసు, స్కూల్ పిడిబివివిఎస్‌వి ప్రసాద్, ఆ లైన్స్ క్లబ్ జోన్ చైర్మన్ రాకేష్, క్లబ్ కార్యదర్శి అలై వనుం ఉపేంద్రనాథ్, సేవాసక్తి క్లబ్ కార్యదర్శి నాగేంద్ర, స్వాతి హెల్పింగ్ హాండ్స్ క్లబ్ సభ్యులు, హెల్త్ అవేర్ సంస్థ సభ్యులు, స్కూలు సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.